ప్రజాశక్తి

శుక్రవారం 14 నవంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

నడిరోడ్డుపై ప్రాణం తీశాడు...

● గొంతు కోసి భార్య హత్య ● కత్తితో నిందితుడు వీరంగం

ప్రజాశక్తి - విజయవాడ : భార్యను భర్తే నడిరోడ్డుపై గొంతుకోసి హత్య చేసిన సంఘటన విజయవాడ నగరంలో తీవ్ర సంచలనం సృష్టించింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుక్ను ఈ ఘటనలో నిందితుడు భార్యను హత్య చేసి, వెంటనే పోలీసులకు లొంగిపోయాడు. సూర్యారావుపేటలోని స్వాతి ప్రెస్ సమీపంలో ఉన్న విన్స్ హాస్పిటల్‌లో నర్స్‌గా పని చేస్తున్న సరస్వతి మధ్యాహ్నం 2 గంటల సమయంలో విధులు ముగించుకుని ఇంటికెళ్లడానికి బయటకొచ్చింది. అప్పటికే కత్తితో మాటువేసి ఉన్న భర్త విజయ్ హాస్పిటల్ ఎదుటే నడి రోడ్డుపై కత్తితో పొడిచాడు. దీంతో కుప్పకూలి పడిపోయిన ఆమె మెడపై కత్తితో నరికాడు. దీంతో సరస్వతి అక్కడిక్కడే మరణించింది. భార్యను చంపి, కత్తితో అక్కడే ఉండిపోయాడు. ఈ ఘటనను గమనించిన విన్స్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది, చుట్టుపక్కల వారు నిందితుడిని కర్రలతో నిలువరించేందుకు ప్రయత్నించారు. వారిపై కూడా నిందితుడు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తనను ఏమన్నా చేసినా, పట్టుకోవాలనుకున్నా తన భార్యను ముక్కలు ముక్కలుగా నరకడంతోపాటు తాను పొడచుకొని చనిపోతానని బెదిరించాడు. కొద్ది సేపు భార్య మృతదేహం పక్కనే వీరంగం సృష్టించాడు. దీంతో అందరూ భయభ్రాంతులతో అలానే చూస్తుండిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే సూర్యారావుపేట సిఐ అహ్మద్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడి వద్ద ఉన్న కత్తిని చాకచక్యంగా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు విజయ్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కుటుంబ కలహాలతో భార్యాభర్తలు గత కొంత కాలం నుంచి విడివిడిగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆమెపై కోపం పెంచుకున్న భర్త ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. నూజివీడుకు చెందిన సరస్వతి, అవనిగడ్డకు చెందిన విజయ్ 2022లో ప్రేమికుల దినోత్సవం రోజునే ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఏడాదిన్నర బాబు కూడా ఉన్నాడు. సరస్వతి గత రెండు నెలల నుంచి విన్స్ ఆస్పత్రిలో నర్స్‌గా చేస్తోంది. నిందితుడు విజయ్ భవానీపురంలోని ఒక ఆపరేషన్ థియేటర్‌లో పని చేస్తుంటాడు. సూర్యారావుపేట సిఐ అహ్మద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హత్యకు గురైన మహిళ, సంఘటనా స్థలంలోనే నిందితుడు

నిందితుడుని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు; హత్యను అడ్డుకొనేందుకు కర్రలతో ప్రయత్నిస్తున్న స్థానికులు

వయోవృద్ధులకు ప్రేమా ఆప్యాయతలు పంచుదాం

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదని.. వయోవద్ధులకు మనం ఈ రోజు ప్రేమ ఆప్యాయతలను పంచితే భవిష్యత్తులో మన పిల్లల నుంచి కూడా అవే ఆత్మీయతానురాగాలను పొందుతామని, వయోవద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి వయోవద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ, తిరువూరు, నందిగామ రెవెన్యూ డివిజన్లతో పాటు అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారంతో పాటు వయోవద్ధుల క్షేమం, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. మొత్తం 433 క్లెయిమ్‌లకుగాను ఇప్పటికే 395 క్లెయిమ్‌ల పరిష్కారం జరగ్గా.. మిగిలిన క్లెయిమ్‌ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఏదో ఒకరోజు వద్ధాప్యానికి చేరువ కావాల్సిందేనని.. ఈ రోజు మన తల్లిదండ్రులను ఎలా చూస్తామో భవిష్యత్తులో మనకు కూడా అదేవిధమైన పరిస్థితులు ఎదురవుతాయన్న విషయాన్ని గుర్తించి వయోవద్ధులకు ప్రేమను పంచుదామన్నారు. ఈ విషయంలో ఎవరైనా తప్పుచేస్తే చట్టం ఓ కంట కనిపెడుతోందని.. రక్షణ కల్పిస్తోందనే విషయాన్ని గుర్తెరగాలన్నారు.

అలంకార ప్రాయంగా సిసిఐ కేంద్రం

● పత్తి కొనుగోళ్లు ప్రారంభించని అధికారులు
● 7న కొనుగోలు కేంద్రం ప్రారంభించినా ప్రయోజనం శూన్యం ● ఆందోళనలో రైతులు
● సిసిఐ అధికారుల తీరుపై ఆగ్రహం ● తుపానుకు దెబ్బతిన్న పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - వీరులపాడు : ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో పత్తి సాగుచేసిన రైతులకు సిసిఐ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. కంచికచర్ల, వీరులపాడు మండలాల పరిధిలోని రైతుల నుండి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తామని చెప్పి ఈనెల 7న కంచికచర్ల వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే ఇటీవల కురిసన అకాల వర్షాలు, మొంథా తుపాను కారణంగా పత్తి దెబ్బతిన్నది. పూర్తిగా దెబ్బ తిన్న పత్తికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ.8,100 చెల్లించి కొనుగోలు చేయాలని పలువురు పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాలకు పత్తి పూర్తి నల్లగా గుల్లబారిందని బాధిత రైతులు చెబుతున్నారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రం అలంకారప్రాయంగా మాత్రమే ఉందని పత్తి రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్‌కు పత్తి తీసుకెళితే కొనుగోలు చేయకుండా గుంటూరు జిన్నింగ్ మిల్లులకు వెళ్లాలని అధికారులు చెబుతున్నారు. గుంటూరులోని మదన్మోహన్ జిన్నింగ్ మిల్లు, శ్రీ సాయి జిన్నింగ్ మిల్లు, శివ పార్వతి జిన్నింగ్ మిల్లుకు తీసుకెళ్లాలనే అధికారులే రైతులకు సలహా ఇస్తున్నారు. ఇక్కడి నుండి 200 కిలో మీటర్ల దూరంలోని గుంటూరుకు తీసుకెళ్లాలంటే రవాణా ఖర్చులతోపాటు ఇతర ఖర్చులు భారీగా అవుతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొంతమంది రైతులు గుంటూరు వెళ్లి పత్తి అమ్ముకుందామంటే నాణ్యత లేదంటూ కొనుగోలు చేయకుండా బయ్యర్లు తిరస్కరిస్తున్నారు. దీంతో తాము అనేక వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారానే సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని రైతులు కొండవీటి శ్రీనివాసరావు, కంకణాల అప్పారావు, అచ్చారావు, మాదిరాజు వెంకటేశ్వరరావు, కంభంపాటి హనుమంతరావు తదితర రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలూ తక్షణమే స్పందించి అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పత్తిని తక్షణమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని పత్తి రైతులు కోరుతున్నారు. కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావును పత్తి కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న జాప్యంపై వివరణ అడగగా ఈనెల 7న పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, పూర్తిస్థాయిలో ఇంకా కొనుగోలుకు అనుమతులు రాలేదని అన్నారు. అందువలన ఇక్కడ కొనుగోలు ప్రారంభించలేదని, అన్ని సౌకర్యాలు వచ్చిన తర్వాత కొనుగోలు చేస్తామని చెప్పారు.

నది మధ్యలో నిలిచిన పడవ

● తృటిలో తప్పిన ప్రమాదం ● సురక్షితంగా బయటపడ్డ ప్రయాణీకులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కష్ణానదిలో తటిలో పడవ ప్రమాదం తప్పింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి వద్ద కృష్ణానదిలో వేదాద్రి నుంచి గుంటూరు జిల్లా గింజుపల్లికి సుమారు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న పడవ ఇంజన్ సాంకేతిక కారణంతో ఆగిపోయింది. దీంతో పడవ నది మధ్యలో నిలిచిపోయి నదీ ప్రవాహంలో కొంత దూరం కొట్టుకుపోయింది. ఈ సంఘటనతో ప్రయాణీకులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. పడవ సిబ్బంది పడవకు లంగరు వేసి నిలిపివేసే ప్రయత్నం చేశారు. అనంతరం నది ఒడ్డున ఉన్న కొందరు గింజుపల్లి గ్రామస్తులు అప్రమత్తమై పడవను తాడులతో ఒడ్డుకు లాగారు. ప్రయాణీకులు సురక్షితంగా ఒడ్డుకు చేరడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పడవల ప్రయాణంపై అధికారుల నిఘా కరువు

కృష్ణా నదిలో ముక్త్యాల నుండి మాదిపాడు, వేదాద్రి నుండి గింజుపల్లి గ్రామాలకు నిత్యం వందలాది మంది పడవల్లో రాకపోకలు సాగిస్తుంటారు. అయితే పడవల్లో పరిమితికి మించి ప్రయాణీకులను, ద్విచక్ర వాహనాలను ఎక్కిస్తున్నారు. అధికారుల నిఘా కొరవడంతో ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఏదైనా జరగరానిది జరిగితే చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా ఉంటోంది. ముందు జాగ్రత్త చర్యగా పడవ ప్రయాణాలపై అధికారులు నిఘా పెట్టి ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారంలేకుండా చడాలని ప్రజలు కోరుతున్నారు.



ఇంజన్ ఆగిపోవడంతో నదిలో నిలిచిన పడవ

పడవ ఒడ్డుకు చేరడంతో సురక్షితంగా దిగి వెళుతున్న ప్రయాణీకులు

భూపోరాటాల్లో రామారావు పాత్ర కీలకం

వర్ధంతి సభలో వక్తలు

విస్సన్నపేట : భూపోరాటాల్లో జవాజీ రామారావు పాత్ర కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సిపిఎం నాయకులు జవాజి రామారావు 9వ వర్ధంతి గురువారం స్థానిక సుందరయ్య భవనంలో జరిగింది. ముందుగా రామారావు చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జవాజి రామారావు విస్సన్నపేట సమితి పరిధిలోని రెడ్డిగూడెం, చాట్రాయి, విస్సన్నపేట కేంద్రాలుగా అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారని గుర్తుచేశారు. దీంతోపాటు అటవీ భూములపై పెద్దఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యాన ప్రజలకు భూమిని పంచిన చరిత్ర ఉందన్నారు. అలాగే కరువు కాలంలో గంజి కేంద్రాలు ఏర్పాటు చేయటం, వ్యవసాయ భూములు వేలం వేయకుండా అడ్డుకున్న ఉద్యమాల్లో రామారావు కీలకంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కరెడ్ల ధనలక్ష్మి, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం, వినుకొండ రంగారాణి, జవాజి రామారావు కుమారుడు శివాజీ, భార్య దుర్గ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చిమట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంగీత సరస్వతికి స్వరాభిషేకం

విజయవాడ : అనేక భాషల్లో వేలాది పాటలు పాడిన.. కోట్లాది సంగీత ప్రియుల హదయాల్లో సుస్థిర స్థానాన్ని సమర్ధించుకున్న.. స్వర జగతి గర్వించదగిన నాటి నేటి మేటి సినీ గాయని.. తెలుగు జాతి సంపద- "పద్మ విభూషణ్" పి.సుశీల 90వ జన్మదిన వేడుకలు 'మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కళా పీఠం సంక్షేమ సంఘం' వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. పరుచూరు విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఘంటసాల వెంకటేశ్వరరావు బయో పిక్ దర్శక, నిర్మాత సీహెచ్. రామారావు, ఫణి దంపతులు- కొప్పరపు ఉమా బలరాం, కొమ్మినేని రత్నకుమారి, వడ్డాది కామేశ్వరి, సీతాదేవి వంటి సీనియర్ గాయనీమణులకు కూడా నిర్వాహకులు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమానికి ప్రసూనా రామన్, నిడుమోలు రామ సత్యనారాయణ, బి.వి.వీరభద్రరావు తదితరులు అతిథులుగా విచ్చేశారు. నాలుగు, ఐదు దశాబ్దాల నాటి హిట్ చిత్రాలు సహా ఇటీవల కాలం వరకూ సుశీల సింగిల్ గా, ఘంటసాల తదితర ప్రముఖ గాయకులతో పాడిన పాటలను ప్రముఖ ఔత్సాహిక గాయనీ గాయకులు హేమమాలిని, విష్ణుప్రియ, వడ్డాది కామేశ్వరి, ఉమా బలరాం, రత్నకుమారి, రసూల్, శ్యాంప్రసాద్, రాజ్ కిశోర్, లక్ష్మణ నాయక్, మల్లేశ్వరరావు తదితరులు పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. జి.ఎస్. మెలోడీస్ అధినేత జి.శ్రీనివాస్ ట్రాక్ పై అందించిన సహకారం కార్యక్రమ విజయవంతానికి ఎంతగానో దోహద పడింది.

సోదరులతో 'రాగ లహరి'

విజయవాడ : గాంధీనగర్ ఆశిష్ స్టూడియోస్ అధినేత, ప్రముఖ గాయని ఎ.సత్యాస్వాతి ఆధ్వర్యంలో 'రాగలహరి' 51 వ ఈవెంట్ గా గురువారం రాత్రి సంగీత కచేరి జరిగింది. సత్యాస్వాతి సోదరులు ఐదుగురు గాయకులు కచేరీలో పాల్గొనడం విశేషం. వి శ్రీనివాస్, ఆర్.వసంత్, విజయ్, మున్నా, రామభద్ర తదితర గాయకులు ఆయా తెలుగు, హిందీ చిత్రాల్లోని పాటలు హాయిగా పాడారు. కార్యక్రమాన్ని సూర్య పర్యవేక్షించారు.

భవిష్యత్ రూపకర్తలు

బాలలల్లారా!
భారతావని ముద్దు బిడ్డల్లారా,
భావి భారత పౌరుల్లారా,
కల్మషం లేని లేత పసి మొగ్గల్లారా,
దేశ ప్రగతిని పెంచే మేటి చిచ్చర పిడుగుల్లారా,
బుడుగుల్లారా!

చేరలేని తీరాలను ఒక్క ఉదుకున దాటేస్తారు
మీసాటి ఎవరూ లేరని ప్రపంచానికి చాటేస్తారు
"అలసట" ను విస్మరించి, "ఆనందాన్నే" స్మరిస్తారు!
ప్రతి రోజూ తాజా ఆలోచనలతో ఊహాలోకంలో విహరిస్తారు
మదిలోని చింతలను మీ తలపులతో తరిమేస్తారు
ముత్యాల్లాంటి మాటలతో మా మనసుల్ని కట్టిపడేస్తారు!

మీ వెంట ఉంటే ప్రతీ పూటా చిరునవ్వుల సందడే
మీరు ఉన్న ప్రతీ చోటా ఓ పండుగే!
మీ ప్రేమతో అనంద రాగాలు వెల్లివిరుస్తాయి మెండుగా
మీ కేరింతలతో ఉట్టిపడుతుంది ఉత్సాహం దండిగా!

విద్యే మార్గంగా,
మొక్కవోని దీక్షతో,
సేవే మీ లక్ష్యంగా,
స్నేహం మీ ఆయుధంగా,
ఆశే మీ ఆశయంగా,
శాంతి, సౌభ్రాతత్వం మీ నినాదంగా,
గెలుపే మీ గమ్యంగా,
దేశ భవిష్యత్తును మీ భుజాలపై మోస్తూ,
రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తూ,
గెలుపోటములకు బెదరక, చెదరక,
ఆశయ సాధనకై అలుపెరుగక, వెనుదిరగక,
అమ్మా, నాన్నల ఋణం తీర్చుకునే అవకాశాన్ని
అందిపుచ్చుకుని, అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ,
అంబరాన్నంటే అత్మవిశ్వాసంతో...
మీరు తాకాలనుకునే శిఖరపుటంచులు చేరి-
మీరు కన్న కలలను నిజం చేసుకొని,
మీ విజయ పతాకాన్ని ఎగురవేసి,
భారతజాతి కీర్తిని నలుదిక్కులా చాటాలని..
ఆకాంక్షిస్తూ...
రేపటి పౌరులందరికీ
బాలల దినోత్సవ శుభాకాంక్షలు!

- పల్లవి కంచి, బెంగళూరు
ఫోన్: 9686926737

సెల్ఫ్ డిఫెన్స్ యాప్‌లపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : మహిళలు, బాలికల రక్షణ కోసం కల్పించబడుతున్న మహిళా చట్టాలపై మహిళలకు, విద్యార్థినీ విద్యార్థులకు శక్తి యాప్ ద్వారా ఎన్‌టిఆర్ జిల్లా పోలీసులు గురువారం విస్తృత అవగాహన కల్పించారు. 112 (అత్యవసర సేవలు), 1930 (సైబర్ మోసాల నివేదికల కోసం), 1098 (బాలల హెల్ప్‌లైన్), 181 (మహిళల హెల్ప్‌లైన్), 1073 (ట్రాఫిక్ సమాచారం కోసం), 101 (ఫైర్ ఎమర్జెన్సీ) వంటి కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై అవగాహన కల్పించడం ద్వారా ఆపద సమయాలలో ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసా కల్పించే దానిలో బాగంగా శక్తి టీం బంధాలు నగరంలోని వివిధ ప్రదేశాలలో మహిళలకు, స్కూల్స్, కళాశాలలలో బాలికలకు వారి రక్షణకు కల్పించబడిన మహిళా చట్టాలపై శక్తి యాప్ వలన కలిగే ఉపయోగాలను వివరించారు. శక్తి టీం బందాలు నగరంలోని వివిద ప్రదేశాలలో మహిళలకు ఆపద సమయాలలో ఏ విధంగా సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలి, శక్తి యాప్ అనేది అక్రమార్కుల పాలిట ఆయుధంగా మారుతుందని పోలీసులు పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళలకు యువతులకు శక్తి యాప్ వలన ఉపయోగాలను తెలియజేసి వారి ఫోన్ లలో శక్తి యాప్ లను డౌన్ లోడ్ చేయించడం, సోషల్ మీడియా సైబర్ ద్వారా జరిగే నేరాల గురించి, అవగాహన కల్పించారు.

అక్రమంగా తయారు చేస్తున్న ముగ్గురు అరెస్టు

విస్సన్నపేట : విస్సన్నపేట గ్రామంలో అక్రమంగా కోడి కత్తులు తయారు చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. నడకుదురు సర్వేశ్వరరావు, జవ్వాజి సురేంద్ర, నడకుదురు చంద్రశేఖర్ నిర్వహిస్తున్న కొలిమిపై దాడిచేసి మొత్తం 400 కోడి కత్తులు, కత్తుల తయారీకి ఉపయోగించే మోటార్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. తిరువూరు సిఐ కె.గిరిబాబు, విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ, పిఎస్ఐ కె.ఉమామహేశ్వర్ రెడ్డి తమ సిబ్బందితో ప్రత్యేక దాడులు జరిపారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ : రాత్రి, తెల్లవారుజాము సమయంలో 2 నుండి 5 గంటల వ్యవధిలో నగరంలోని వివిధ ప్రదేశాలలో, హైవే సమీపాలలో, పోలీసు అధికారులు వాహనదారులకు స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని జిల్లా పోలీసులు నిర్వహించారు.

LOST/MISSING CERTIFICATES

A Lost MD APMC Renewal Registration Certificate belonging to Ashraf Vajrala, S/o Basheer Saheb Vajrala (41), was misplaced near Swathi Theater, Vijayawada Rural, NTR District, A.P. on October 15, 2025. If found, please return it to Flat No. 101, Srungarapu Residency, Gollapudi, Vijayawada Rural, NTR District, A.P.

Contact: 9398968640.

దస్తావేజులు పోయినవి

చల్లపల్లి మండలం వెలువోలు గ్రామానికి చెందిన వేములమడ శాంత కుమారి భర్త కుమారస్వామి కాన్సిల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 94 /2016,సర్వే నంబర్ లు 25/1, 25/2లలో య.2.00 సెంట్లు తూర్పున వేములమడ సుబ్బారావు, దక్షిణమున వేములమడ శివయ్య, పడమర వేములమడ జనార్ధన రావు, ఉత్తరమున పంట బోదు హద్దులు కలిగిన వ్యవసాయ భూమి కలదు. పై దస్తావేజులు వెలివోలు నుండి ఘంటసాల వెళుతూ ఉండగా మార్గమధ్యంలో పోయినవి ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
వేములమడ శాంతకుమారి
సెల్ నెం: 850022138

SRI SIDDHARTHA B.Ed. COLLEGE

(Non Minority & Unaided Institution)
(Sponsored By sri Siddhartha Educational society)
(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)
Vissannapeta, NTR (Dist), A.P. Ph: 9848153709,9490286616.

ADMISSION NOTIFICATION
B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and leftover Convenor quota seats for the academic year 2025-2026 for the following methodologies. College intake 50 seats.
1) Mathematics. 2) Physical Science. 3) Biological Science.
4) Social Sciences. 5) English.
Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from 13-11-2025 to 15-11-2025.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on 15-11-2025. Publication of Merit List: 17-11-2025.
Vissannapeta Sd./- SECRETARY & CORRESPONDENT.
Dt : 13-11-2025

PRATIBHA COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)
(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)
TIRUVURU- NTR DISTRICT-521235, Ph.No: 9885089911.
Website:www.prathibhaeducation.com

ADMISSION NOTIFICATION
B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and leftover Convenor quota seats for the academic year 2025-2026 for the following methodologies.College intake 50 seats.
1) Mathematics. 2) Physical Science. 3) Biological Science.
4) Social Sciences. 5) English.
Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from 13-11-2025 to 15-11-2025.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on 15-11-2025. Publication of Merit List: 17-11-2025.
Vissannapeta Sd./- SECRETARY & CORRESPONDENT.
Dt : 13-11-2025

ST.THOMAS COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)
(Sponsored By ST.Thomas Educational society)
(Recognised by NCTE. SRC,Approved Govt.of A.P., Affiliated to Krishna University)
TIRUVURU- NTR DISTRICT,A.P.-521235, Ph.No: 8096108057

ADMISSION NOTIFICATION
B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and leftover Convenor quota seats for the academic year 2025-2026 for the following methodologies. College intake 100 seats.
1) Mathematics. 2) Physical Science. 3) Biological Science.
4) Social Sciences. 5) English.
Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM in all working days from 13-11-2025 to 15-11-2025.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on 15-11-2025. Publication of Merit List: 17-11-2025.
Vissannapeta Sd./- SECRETARY & CORRESPONDENT.
Dt : 13-11-2025

SATYA COLLEGE OF EDUCATION

(Non Minority & Unaided Institution)
(Sponsored By sri sai satya Educational service society)
(Recognised by NCTE. SRC, Approved Govt.of A.P., Affiliated to Krishna University)
TIRUVURU- NTR Dist, A.P. - 521235, Ph.No: 08673-251898, 9908444125,9912264678.

ADMISSION NOTIFICATION
B Category seats and Leftover Convenor quota seats in B.Ed.Course.

Applications are invited from eligible candidates for admission in to B.Ed. Course (Regular) Under B Category and left over Convenor quota seats for the academic year 2025-2026 for the following methodologies. College intake 100 seats.
1) Mathematics. 2) Physical Science. 3) Biological Science.
4) Social Sciences. 5) English.
Application form can be obtained from the principal office between10.00. AM to 4.30.PM on all working days from 13-11-2025 to 15-11-2025.The filled-in application shall reach the office of the Principal by post/person on or before 4.30PM on 15-11-2025. Publication of Merit List: 17-11-2025.
Vissannapeta Sd./- SECRETARY & CORRESPONDENT.
Dt : 13-11-2025

CHANGE OF NAME

I, SHAIK MAGBUL BASHA, S/o. SHAIK JANI (Old Name), residing at D.No. 12-8-54/2, Flat No.401, Indus Megna Heights, Sri Krishna Street, Limra Colony, Tadigadapa Donka Road, Tadigadapa, Krishna District, Andhra Pradesh-521137. My Name has been changed to SHAIK MAQBOOL BASHA, S/o. SHAIK JANI (New name). Here after my name is known as SHAIK MAQBOOL BASHA, S/o. SHAIK JANI (New name).

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి కలెక్టరేట్ (కృష్ణా) : రహదారి ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సిబ్బందితో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న కేసులలో సమగ్రమైన దర్యాప్తు పూర్తి చేసి, మహిళా సంబంధిత నేరాల్లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశిత సమయంలోపల బాధితులకు న్యాయమందించేలా ప్రతి ఒక్క పోలీసు అధికారి కృషి చేయాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్స్ తో కూడిన డ్రమ్ములు, డివైడర్స్ గూర్చి తెలిసేలా బ్లింకర్స్ వంటి వాటిని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు.అలాగే మీకోసం కార్యక్రమం ద్వారా సేకరించే ప్రజా ఫిర్యాదుల పట్ల సహనుభూతి ప్రదర్శిస్తూ చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి పరిష్కారం అందించాలన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలలో సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని, స్థానిక ప్రజలతో సత్సంబంధా లను పెంపొందించ చుకుంటూ, స్నేహపూర్వక పోలీసింగ్ ను అందిస్తూ నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలన్నారు. గొడవలు, అల్లర్లు సష్టించే గ్రూపులపై నిరంతర నిఘాను ఏర్పాటు చేస్తూ, వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. అలాగే ప్రధాన కూడళ్ళు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాలలో విజిబుల్ పోలీసింగ్ ను పెంచి అసాంఘిక శక్తుల ఆగడాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు.బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ తద్వారా రాత్రిపూట జరిగే నేరాలను, దొంగతనాలను నియంత్రించేలా కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్లు ఫైల్ చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాలను విధిగా వినియోగిస్తూ బహిరంగ ప్రదేశాలలో ఆకతాయిల వేధింపులుగాని మద్యం సేవించడం, జూద కార్యకలాపాల కట్టడి ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే వాటిని నియంత్రించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయకృష్ణ విద్యారు లను పరిశీలించి ఆరోగ్య సూచనలు అందజేశారు. సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామం, శుభ్రత, మానసిక ప్రశాంతత ప్రాముఖ్యతపై విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ప్రిన్సిపల్ నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే వారి విద్యా ప్రగతికి పునాది అని, ఇలాంటి వైద్య శిబిరాలు ఆరోగ్య చైతన్యాన్ని పెంచుతాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ కిశోర్ మాట్లాడుత విద్యార్థులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బాపూజీ, ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పఠాన్ హజ్ అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కుమారి జైనబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైభవంగా వెంకటేశ్వరుని కళ్యాణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి దేదీప్యమానంగా కళ్యాణం జరిగింది. డోకిపర్రు శ్రీ వెంకటేశ్వరుని ఉత్సవ మూర్తులకు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్ టీవీ న్యూస్ ఛానల్ అధినేత తుమ్మల నరేంద్ర చౌదరి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి దీపోత్సవంలో భాగంగా కళ్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమం వేలాది మంది భక్తుల నడుమ డోకిపర్రు శ్రీ వెంకటేశ్వర దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి సుధారెడ్డి సమక్షంలో చేపట్టారు. పల్లకీ సేవలో స్వామివార్లకు భక్తులు తండోపతండాలుగా విచ్చేసి ఊరేగింపును నిర్వహించారు.

గ్రామస్థాయి అధికారులు బాధ్యతగా పనిచేయాలి : ఎంఎల్ఎ

అర్జీలు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. గురువారం అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా దర్బార్, గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్థాయి అధికారులు బాధ్యతగా పనిచేసేలా మండల అధికారులు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని పిలుపుని చ్చారు. ఎస్సీ నివాస ప్రాంతాలలో స్మశానాల ఏర్పాటు పై అధికారులతో చర్చించారు. తదుపరి ప్రజాదర్బార్ ఈనెల 20వ తేదీ అవనిగడ్డ రెవెన్యూ హాల్లో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరును మండల అధికారులు క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజాదర్బార్లో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వాటిని పరిశీలించి, సత్వర పరిష్కారం చూపాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు, మోపిదేవి, తాసిల్దారులు కె. నాగమల్లేశ్వరరావు, సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, జె. సౌజన్య కిరణ్మయి, ముప్పిరి శెట్టి హరినాథ్, విజయ ప్రసాద్, ఎంపీడీవో డి. సుబ్బారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలకు మూలమైన వారు వాటిని ఎలా పరిష్కరిస్తారు..? : బడే

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం లో సమస్యలకు మూలమైన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని వైసీపీ యువనేత బడే గౌతం ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని సమస్యలకు మూలం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. కానీ ఆయన ప్రజా దర్బార్ పెట్టడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజల సమస్యలకు కారణమైన వారు ప్రజాదర్బారు నిర్వహణ చేస్తూ పరిష్కారం చెబుతారని ఊహించటం నక్క పుచ్చకాయలు కాపాడినట్లేనని గౌతమ్ ఎద్దేవా చేశారు. ప్రజా దర్బార్ అనే పేరుతో డ్రామా కాకుండా ఒకసారి నిజమైన ప్రజల వద్దకు వచ్చి సమస్యలు విని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఎమ్మెల్యేకు లేదని అన్నారు. సమస్యలకు కేరాఫ్ అయిన వ్యక్తి ఇప్పుడు పరిష్కారం పేరుతో ప్రజా దర్బారు నిర్వహించడం పట్ల గౌతం అభ్యంతరం వ్యక్తం చేశారు.

కూలింగ్ వాటర్ క్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) : మండలం లోని బండారుగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో గురువారం కూలింగ్ వాటర్ క్యాన్లను బహూకరించారు. గ్రామంలోని హెల్త్ వెల్ నెస్ సెంటర్కు వీరంకి దుర్గయ్య జ్ఞాపకార్థం, అతని కుమారుడు వీరంకి రామారావు ఒక వాటర్ క్యాన్ను విరాళంగా ఇచ్చారు. అలాగే గ్రామ సచివాలయానికి బర్రె రెడ్డమ్మ స్మారకంగా వారి కుమారుడు, సిపిఎం గ్రామ నాయకుడు బర్రె లెనిన్ మరొక వాటర్ క్యాన్ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ పి నాగమణి ఎఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారుల దత్తతకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-పామర్రు : చట్ట ప్రకారమే పిల్లలను దత్తత తీసుకునే విధానం చెల్లుతుందని పామర్రు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. నేషనల్ అడాప్షన్ మంత్-2025లో భాగంగా మండల పరిధి అడ్డాడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో దత్తత తీసుకునే పద్ధతిపై అవగాహన నిర్వహించారు. పిల్లలను దత్తత తీసుకోవాలి అనుకునేవారు చట్టబద్ధంగా ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని దీనికి సంబంధించిన పూర్తి వివరాలు అంగన్వాడి, ఐసిడిఎస్ కార్యాలయాలలో అడిగి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త కె.రమణకుమారి గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండలంలోని కాటూరు, చినఓగిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ కార్యకర్తలకు దత్తత స్వీకారం పై అవగాహన కార్యక్రమం గురువారం కాటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బేబీ సరోజిని మాట్లాడుతూ చిన్నారుల దత్తతకు ప్రభుత్వం కొన్ని నిబంధనలను విధించిందన్నారు. అంగన్వాడి కార్యకర్తలు , సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఆరోగ్య శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల : అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారంతో పాటు పిల్లలకు మంచి విద్యను అందిస్తున్నారని అంగన్వాడి సూపర్వైజర్ సలీ ముస్సీసా అన్నారు. గురువారంపమిడి ముక్కల మండలంలోని కృష్ణాపురంలో అంగన్వాడీ కేంద్రంలో పిల్లల దత్తతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఆనందకుమారి, తల్లులు పాల్గొన్నారు.



పమిడిముక్కల మండలంలో...

హత్య కేసులో నిందితులకు జైలు

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితులకు కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బందరు మండలంలోని బుద్దాలపాలెం శివారు గొల్లగూడెం గ్రామంలో 2013వ సంవత్సరంలో పాత గొడవలను పురస్కరించుకొని కాగిత రామ్మోహనరావు అనే వ్యక్తిని గ్రామానికి చెందిన తొమ్మిది మంది కత్తులతో నరికి హత్యచేశారు. మృతుని అన్నయ్య కొగిత రాంబాబు ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి పోలీసులు పలు సెక్షన్లపై కేసు నమోదు చేశారు. అప్పటి బందరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పల్లపురాజు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. హత్యకేసులో నేరం రుజువుకావడంతో శొంఠి వీరబాబు, శొంఠి పెద వైదేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, బొర్రా స్వామి కష్ణ, కాగిత సోమయ్య, శొంఠి వీర వెంకటేశ్వరరావు, శొంఠి వీరాంజనేయులు, శొంఠి ముసలయ్య, కాగిత అంజనేయులుకు మచిలీపట్నం కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. వీరిలో శొంఠి వీరబాబు , కాగిత అంజనేయులు గతంలోనే చనిపోయారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-మొవ్వ : మాజీ ఎంఎల్సి ప్రస్తుత జెవివి రాష్ట్ర అధ్యక్షులు కె.యస్. లక్ష్మణరావుచే రచించిన జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పుస్తకాలను గురువారం నిడుమోలు జిల్లా పరిషత్ హైస్కూల్ ఫ్లస్ 8వతరగతి విద్యార్థులకు జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు రాస్తున్న 17 మంది విద్యార్థిని, విద్యార్థులకు మొవ్వ మండల యుటియఫ్ నాయకుల సహకారంతో ఎన్ఎమ్ఎమ్ఎస్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అరుణ, ఉపాధ్యాయులు ఇక్బాల్, పోతురాజు, నీలిమ, మీర్ ఖమర్ సుల్తానా,విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గురువారం పదివేల రూపాయల విలువైన పుస్తకాలను పాఠశాల పూర్వ విద్యార్థి గోగినేని విష్ణువర్ధనరావు మనవడు వేదాంశ్ అందించారు. ఈసందర్భంగా వారికి పాఠశాల హెచ్ ఎం సిహెచ్ అనిత, లైబ్రేరియన్ వి రమేష్ కుమార్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

వైసిపి నాయకులు అసత్యప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్లో ఆరోగ్య సంరక్షణ, వైద్య విద్య ప్రమాణాలను అసాధారణ స్థాయిలో పెంచడానికి ఉద్దేశించిన కీలకమైన ప్రభు త్వ ప్రైవేటు భాగస్వామ్య (పి పి పి) విధానంపై వైసీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారం తగదని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు హితవు పలికారు. గురువారం అవనిగడ్డలో నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని ఇది కేవలం ప్రభుత్వానికి, ప్రైవేట్ రంగానికి మధ్య ఒక సమర్థవంతమైన భాగస్వామ్యం మాత్రమేనని స్పష్టం చేశారు. కాలేజీలపై నియంత్రణ, యాజమాన్య హక్కులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటాయని విద్యార్థులకు ఫ్రీ సీట్లు యథావిధిగా ఉంటాయని తెలిపారు. వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా సీట్లు, ఫీజుల నియంత్రణ విషయంలో ఎటువంటి మార్పు ఉండదని పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. టిడిపి నాయకులు పర్చూ రి దుర్గాప్రసాద్, బండే. రాఘవ, ఘంటసాల రాజమోహనరావు, దాసి నేని శ్రీనివాసరావు, బచ్చు రాఘవయ్య, కోట సాయి తదితరులు పాల్గొన్నారు.

హిందీ వినియోగాన్ని బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: హిందీ వినియోగాన్ని మరింత బలోపేతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ అధికార భాషా అమలు కమిటీ సభ్యుల తీర్మానించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్‌లో దీనికి సంబంధించిన 70వ సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్, చైర్మన్ మోహిత్ సోనకియా మాట్లాడుతూ హిందీ మన పని సంస్కృతిలో ఒక అంతర్భాగమని తెలిపారు. పరిపాలనాపరమైన పనుల్లో హిందీని ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే, పారదర్శకత, సామర్థ్యం అంతగా మెరుగుపడుతుందని తెలిపారు. అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఆపరేషన్స్ శ్రీనివాస్ రావు కొండ వైస్-చైర్మన్‌గా పాల్గొన్నారు. బెంగుళూరు డిప్యూటీ డైరెక్టర్ అనిర్బన్ కుమార్ బిస్వాస్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకాగా, సౌత్ సెంట్రల్ రైల్వే అధికార భాష డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ శ్యామ్ సుందర్ సాహు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. సీనియర్ రాజభాషా అధికారి హేమంత్ వాడేకర్ మునుపటి సమావేశాల పురోగతి నివేదికను సమర్పించి, వివిధ కార్యాలయాలు నిర్వహించిన కార్యకలాపాలను గూర్చి వివరించారు.

చదువుతోపాటు క్రీడలు అవసరం

ప్రజాశక్తి-గంపలగూడెం: చదువుతోపాటు శారీరక వ్యాయామం, క్రీడలు విద్యార్థులకు అత్యంత కీలకమని ఊటుకూరు సిద్ధార్థ విద్యాలయం చైర్మన్ జొన్న వీరబాబు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గత నాలుగు రోజులుగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఆటలు పోటీలు నిర్వహించారు. గురువారం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ.. పది పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, యాజమాన్యానికి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ మణికంఠ, కరస్పాండెంట్ చెరుకూరి కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దృష్టి లోపం వ్యక్తుల కోసం ఎఐ స్మార్ట్ గ్లాసెస్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : బెంగళూరుకు చెందిన 19 ఏళ్ల తుషార్ షా.. దృష్టి లోపం ఉన్నవారి కోసం ఎఐ స్మార్ట్ గ్లాసెస్‌ను ఆవిష్కరించారని నిర్వాహకులు కె.శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు.

స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండవ సంవత్సరం చదువుతున్న ఈ ఇంజనీరింగ్ విద్యార్థి ఒక గాడ్జెట్‌ను మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత, ఆవిష్కరణ కలయికను ప్రతిబింబించే పరిష్కారాన్ని అందించాడని తెలిపారు. అతని ఆవిష్కరణ, పెర్సీవియా దృష్టి లోపం ఉన్నవారికి సహజమైన గ్లాసెస్ శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో 2025 జాతీయ విజేతలలో అతనికి స్థానం సంపాదించిందని తెలిపారు. ఇది యువ ఆవిష్కర్తలను వాస్తవ సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

పిబి సిద్ధార్థ పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సమ్మేళనం లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం సమ్మేళనం వచ్చే ఫిబ్రవరి 21, 22 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తామని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, పి.బి. సిద్ధార్థ కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలితప్రసాద్ వెల్లడించారు. గురువారం కళాశాలలోని వెబినార్ హాలులో పి.బి. సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవాల లోగోను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేకా రమేశ్ మాట్లాడుతూ పూర్వవిద్యార్థి అయిన తాను సిద్ధార్థతో 39 సంవత్సరాల అనుబంధాన్ని కలిగి ఉన్నానని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కన్వీనర్ బోడేపూడి అమరేంద్ర, ఆహ్వాన సంఘ బాధ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ,పాల్గొన్నారు.

కలుషిత నీటి సరఫరాను అరికట్టాలి

సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : 50వ డివిజన్‌లోని నన్నే సాహెబ్ వీధి, పీతల కనకయ్య వీధిలో కలుషిత తాగునీటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు వెల్లడించారు. మంచినీటి కుళాయిల నుంచి ప్రారంభంలో మురుగునీటితో కలిసి మున్సిపల్ వాటర్ వస్తున్నాయని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు సర్కిల్ వన్ ఈఈ శ్రీనివాసరావుతో కార్పొరేటర్ బి సత్యబాబు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో ముందు ఐదు నిమిషాలు మురుగనీరు వస్తుందని ఈ నీటిని అరికట్టాలని పేర్కొన్నారు. కలుషితం లేని మంచినీరు అందించాలని కార్పొరేషన్ అధికారులను కోరారు. దీంతో కార్పొరేషన్ అధికారులు మంచినీటి పరీక్షలను స్థానికుల సమక్షంలో నిర్వహించారు. క్లోరినేషన్ సక్రమంగా ఉందని, పైప్ లీకేజీలు గాని రిజర్వాయర్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ విషయంలో చర్యలు తీసుకుంటామని ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. కలుషిత నీటిని అరికట్టి పరిశుభ్రమైన మంచినీరు అందించే విధంగా కషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. పెండింగు పనులను వెంటనే ప్రారంభించాలని ఈఈ శ్రీనివాసరావును సత్యబాబు కోరారు. ఈ పర్యటనలో డిఇ మాధవి, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

భవానీ దీక్షల విరమణకు ప్రత్యేక ఏర్పాట్లు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : భవానీ భక్తుల దీక్షల విరమణ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లపై దుర్గగుడి ఈవో శీనా నాయక్ దృష్టి సారించారు. భవానీ దీక్షల విరమణ ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం ఉదయం మహామండపం 4వ అంతస్తులోని ముఖ్య సమావేశం ఆలయ ఈవో శీ నా నాయక్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ గాంధీ ఇంజనీర్-1కోటేశ్వర రావు, ఇంజనీర్-2 రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు బి. వెంకట రెడ్డి, . చంద్ర శేఖర్, పి. సుధా రాణి, ఎన్. రమేష్ బాబు, ఎం.ఎస్.ఎల్. శ్రీనివాస్ (వాసు), శ్రీ కె. గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. భవానీ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం దుర్గా ఘాట్ తదితర ప్రాంతాల్లో ఈవో చైర్మన్ ఆలయ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రోడ్డు భద్రతపై అవగాహనను పెంపొందించడానికి హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఆధ్వర్యంలో కిడ్స్ కార్నివాల్ నిర్వహించారు. పలు సేవా కార్యకలాపాల్లో భాగంగా విజయవాడ సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో రేవేంద్రపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల కోసం ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలను నివారించడం, రోడ్డు మీద వెళుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు.

తనైరా 'డిజైనర్ శారీ మేళా' ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా ఉత్పత్తి అయిన తనైరా, లబ్బీపేటలోని విజయవాడ స్టోర్‌లో నగరవాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'డిజైనర్ శారీ మేళా'ను ప్రారంభించినట్లు నిర్వాహకులు కుమార్ తెలిపారు. నగరంలోని స్టోర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ మేళాలో స్వచ్ఛమైన పట్టు, జరీ నేత నుండి భారతదేశ వస్త్ర వారసత్వాన్ని వేడుక జరుపుకునే సాంప్రదాయ డిజైన్లు ఉన్నాయని తెలిపారు. ఈ మేళా కాంజీవరం, బనారసి, పటాన్ పటోలా, గద్వాల్, సౌత్ సిల్క్, చందేరి, మహేశ్వరి, పైథాని వంటి ప్రసిద్ధ నేత వస్త్రాల అద్భుతమైన శ్రేణిని ప్రదర్శిస్తుందన్నారు. ఎంపిక చేసిన వస్త్రాలపై 40 శాతం వరకు ఆకర్షణీయమైన తగ్గింపు ఆఫర్‌లతో ఈ డిజైనర్ శారీ మేళా నేత సంప్రదాయాల కాలాతీత అందాన్ని సంక్లిష్టంగా రూపొందించిన కళాఖండాలను అందిస్తుందని అన్నారు

బాలలకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : బాలల దినోత్సవం పురస్కరించుకుని రెడ్డిగూడెం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్‌లో సంస్థ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్ బాలబాలికలకు విద్యా-వైజ్ఞానిక సంబంధమైన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం నేపథ్యం గురించి బాలబాలికలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు హన్న, సగ్గుర్తి విజయకుమారి, ధర్మ కుమారి, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు

రాంపిల్ల నరసాయమ్మ సేవలు ఆదర్శప్రాయం

- గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిల్ల జయప్రకాష్

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు రాంపిల్ల నరసాయమ్మ చేసిన సేవలు ఆదర్శప్రాయమని మహాత్మా గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ అన్నారు. గురువారం విజయవాడ పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న సయ్యద్ అప్పల స్వామి కళాశాల ప్రాంగణంలోని మహాత్మా గాంధీ దేవాలయంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాంపిళ్ల నరసాయమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ తన మాతృమూర్తి నరసాయమ్మ చిన్నతనం నుంచి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, విజయవాడ సబ్ జైల్లో 42 రోజులపాటు జైలు శిక్ష అనుభవించారని చెప్పారు. తన భర్త సర్దార్ సూర్యనారాయణతో కలిసి బ్రిటిష్ వారిపై జరిగిన పోరాటంలో నరసాయమ్మ పాల్గొన్నారని తెలిపారు. గాంధీ

దేవాలయం స్థాపనలో ముఖ్య భూమిక పోషించారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమత్ దీక్ష పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ పాల్గొని నరసాయమ్మకు నివాళులర్పించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్స్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన సోనియా, బైపిళ్ల చాముండేశ్వరి దేవి, తమ్మిన హనుమ, ప్రముఖ వ్యాపారవేత్తలు తమ్మిన మారుతి, తమ్మిన అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు కృత్రిమ కాలు, వీల్ చైర్ పంపిణీ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ సర్కిల్ ఆధ్వర్యంలో వికలాంగులకు ఒక లక్షా 75 వేల రూపాయలు విలువ చేసే కృత్రిమ కాలు, రూ.50 వేలు విలువచేసే వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం సీతారాంపురం లోనీ హర్ష వ్యాస్కులర్ హాస్పటల్‌లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి రౌండ్ టేబుల్ ఇండియా జాతీయ అధ్యక్షులు రక్షిత బన్సల్ ముఖ్య అతిథిగా విచ్చేసి కృత్రిమ కాలు, వీల్ చైర్‌ను వికలాంగులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రౌండ్ టేబుల్ ఇండియా సమాజాభివృద్ధిలో తమ వంతు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు దీపా శర్మ, డాక్టర్ హర్ష పాల్గొన్నారు

కొల్లికొల్లలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-వత్సవాయి : మండలాల్లోని కొల్లికొల్ల గ్రామంలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 350 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వీరిలో 295 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య, పాల్గొన్నారు.

బాయిలర్ వద్ద ప్రమాదం ఎడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విటిపిఎస్ బాయిలర్ వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో మిల్స్ స్టేజ్ 3 ఎడి ఇ.శేషుబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. కోల్ బంకర్స్ వద్ద కూలింగ్ ప్రదేశంలో తలుపు తెరిచి పరిశీలిస్తున్న సమయంలో ఒక్కసారిగా ప్రెజర్ మీదకు రావడంతో గాయపడ్డారు. గాయపడిన ఎడిని మెరుగైన వైద్యం నిమిత్తం హైదరాబాద్‌కు పంపినట్లు సమాచారం.

పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదు: తంగిరాల సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ : పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని, ప్రజల ప్రయోజనార్థం తీసుకున్న నూతన మార్గమని ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని, అసత్య ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండిస్తున్నట్లు గురువారం ఆమె ఓ ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం నందిగామలో ప్రతిపక్షం నిర్వహించిన ర్యాలీ కేవలం "అజ్ఞానం, బాధ్యతారాహిత్యం, రాజకీయ స్వార్థం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు.

నేడు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : టిడిపి జగ్గయ్యపేట నియోజకవర్గ గ్రామ కమిటీలు, క్లస్టర్ యూనిట్‌లు, బూత్ కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఉక్కు కళావేదికలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్ పర్సన్ నెట్టెం రఘురాం పాల్గొంటారని, పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఎటిఎం ప్రారంభిస్తున్న దృశ్యం

ఎస్‌బిఐ ఎటిఎం ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం సర్కిల్‌పేటలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన ఏటీఎంను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఎస్బిఐ దేశవ్యాప్తంగా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తుందని జీఎం శైలేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శైలేష్ కుమార్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజల కోసం అనేక రకలైన రుణాలు మంజూరు చేస్తుందని అన్నారు. రైతులకి రుణాలు, ప్రధానమంత్రి విశ్వకర్మ, ఎడ్యుకేషన్ లోన్స్, వ్యక్తిగతంలోన్‌లు వ్యాపార లోన్లు ఇస్తోందని, వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినోద్, డైరెక్టర్ హనుమంతరావు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపనలో పాల్గొన్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పామర్రు : బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు అత్యాధునిక వసతులతో కూడిన వసతిగృహాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. పామర్రు చాట్లవానిపురంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న వసతి గృహ శంకుస్థాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి దోహదం పడేలా నిధుల కేటాయింపులో వెనకాడకుండా ప్రభుత్వం 3 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందన్నారు. ఈ బాలికల వసతి గహంలో 70 శాతం ఎస్సీలకు, 30 శాతం బీసీ,ఓసీలకు చెందిన విద్యార్థినీ లకు అవకాశం లభిస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిడి షాహిద్ బాబు,గుడివాడ ఏఎస్డబ్ల్యూ వెంకటకష్ణ,హెచ్ డబ్ల్యుఓ కే.దీన కుమారి, స్థానిక టిడిపి నాయకులు చాట్ల పున్నమ్మ,పెద్ద రమేష్,అంజి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

ధాన్యం నింపే సంచులు పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గూడూరు, పెడన : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, పక్వానికి రాకుండానే వరి పైరును కోయరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులను కోరారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ గూడూరు, పెడన మండలాల్లో విస్తతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వరి పైరు, తేమ శాతం పరీక్షించు పరికరాలను, గోతం సంచులను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన గూడూరు, అనంతరం కంకటావ, ఆకులమన్నాడు గ్రామాల్లో పర్యటించి అక్కడ దాన్యం కొనుగోలు కేంద్రాలను, గోతం సంచులను పరిశీలించి సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వరి కోతలు ఎక్కువై ధాన్యం ఎక్కువగా వస్తే సామర్థ్యానికి మించి ఉంటే ఇతర మిల్లులతో కూడా ముందుగానే మాట్లాడి సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ గూడూరు మండలం కంకటావలో దెబ్బతిన్న ఎలకుర్రు మురికి కాలువ వంతెనను, అక్కడి వరి పైరులను పరిశీలించారు. అనంతరం కంకటావలోని శ్రీకష్ణ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని సందర్శించి అక్కడ గోతం సంచులను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మండల కేంద్రమైన పెడన మార్కెట్ యార్డ్‌లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం సందర్శించి పెడన ఒకటి, మడక గ్రామాలకు సంబంధించి ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడీలు మణిధర్ ,రమాదేవి, గూడూరు తహసిల్దారు రాజ్యలక్ష్మి, డిటి ఆంజనేయులు, పెడన ఆర్ ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉంగుటూరు : జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ గురువారం ఉంగుటూరు మండలంలోని నందమూరు, తెలప్రోలు, ఆత్కూరు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస వసతులు అందించాలని సిబ్బందికి సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, దళారీల వద్దకు వెళ్లవద్దని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి జి. రమేష్, ఉంగుటూరు మండలం డిప్యూటీ తహసీల్దార్ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి-పామర్రు : ప్రత్యేక అవసరాలు గల బాలబాలికలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం పామర్రు జడ్పీ హైస్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుముదిని సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుం దన్నారు. అందులో భాగంగా జరుగుతున్న మెడికల్ అసెస్మెంట్ క్యాంప్‌ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు డివైఇఓ పద్మరాణి, సహిత విద్య సమన్వయకర్త కళ్ళేపల్లి ఏడుకొండలు, పామర్రు ఎంఈఓ 1 బి.శ్రీనివాస్, మొవ్వ ఎంఈఓ 1 భాను ప్రకాష్, పమిడిముక్కల ఎంఈఓ 2 శ్రీనివాస్ పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలపై రాద్ధాంతం తగదు : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మాజీ మంత్రి పేర్ని నాని బియ్యం దొంగ నుండి భజన బాబా అవతారం ఎత్తారని మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శించారు.గురువారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ నేతలు పల్లపాటి సుబ్రహ్మణ్యం, కాగిత వెంకటేశ్వరరావు, లంకే నారాయణ ప్రసాద్, ఇలియాస్ పాషా, లోగిశెట్టి స్వామి, పిప్పళ్ల కాంతారావు, తలారి సోమశేఖర్ లు మాట్లాడారు. కల్తీ మద్యం కేసులో తాడేపల్లి ప్యాలెస్ లోని వైసీపీ పెద్దల పేర్లు బయటకు వస్తున్న తరుణంలో మెడికల్ కాలేజీలపై అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనలో పేర్ని నాని, అతని కుమారుడు పేర్ని కిట్టు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడంపై నేతలు మండిపడ్డారు. రాజకీయ సన్యాసం, రిటైర్మెంట్ కు అర్థం మార్చిన వ్యక్తి పేర్ని నాని అని విమర్శించారు. బందరు పోర్టు నిర్మించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని బహిరంగంగా చెప్పిన పేర్ని నాని దాన్ని నిలబెట్టుకోలేదన్నారు. పీపీపీ విధానంపై దుష్ప్రచారం చేస్తున్న పేర్ని నాని అదే పీపీపీ విధానంలో నిర్మించిన మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిపై ఎందుకు తిరుగుతున్నాడో చెప్పాలన్నారు. ఆరోగ్యశ్రీ సేవలపై తప్పుడు ప్రచారం చేయడం గర్హనీయమన్నారు. ఏ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయాయో వైసీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు.

వృత్తిలో గుర్తింపురావడం గర్వకారణం : డిపిఒ

ఎంపీడీవోను సత్కరిస్తున్న డిపిఓ అరుణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : చేపట్టిన వృత్తిలో నిబద్ధతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవటం ప్రతి ఉద్యోగికి గర్వకారణం అని జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ అరుణ అన్నారు. ఉయ్యూరు మండల పరిషత్ అభివద్ధి అధికారి జిఎస్వి శేషగిరిరావు ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర సచివాలయ శాఖ, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయులుచే ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితోపాటు మండలంలోని సచివాలయ సిబ్బంది ఎంపీడీవోకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ప్రభుత్వం నుంచి అభినందన ప్రజల నుంచి ఆదరణ లభించడం గర్వకారణంగా భావించాలన్నారు. తుఫాను వంటి విపత్తు సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలకు సేవా భావంతో పనిచేస్తూ సేవలందించడం కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి కోటేశ్వరావు పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల ఎంఒయు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్.టి.ఐ.హెచ్.) విజయవాడతో ఎంవోయు కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ గురువారం తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో జరిగిన చర్చలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్, పి.జి.సి.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్ లు పాల్గొనగా, అంగీకార పత్రాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్‌టిఐహెచ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి. కృష్ణన్, ప్రిన్సిపాల్‌లు పరస్పరం సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. స్వయం ప్రతిపత్తి కలిగిన ప్రముఖ కళాశాలలతో ఆర్.టి.ఐ.హెచ్. విజయవాడ కలిసి పనిచేస్తూ ఆవిష్కరణ ఆధారిత ఆంధ్రప్రదేశ్ అనే భావనను కలుగజేస్తుందని కృష్ణన్ అన్నారు. ఈ భాగస్వామ్యాల ద్వారా విద్యా సంబంధిత వ్యవస్థలో ఆవిష్కరణ మరియు వ్యాపారాత్మకతను పెంపొందించడం సాధ్యపడుతుందన్నారు. కళాశాల యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్ర బాబు, డైరెక్టర్ డాక్టర్ పి.సిద్ధయ్య, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు బొమ్మిశెట్టి ఎంపిక

ప్రజాశక్తి గూడూరు : కృష్ణాజిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న క్రీడాకారులకు గురువారం మచిలీపట్నంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్‌లో ప్రభు విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 19వ తేదీ నుంచి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రభు పాల్గొననున్నాడు.

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం చేస్తే చర్యలు : డిపిఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు : అక్రమ లేఔట్‌లు, కామన్ సైట్ల అమ్మకాలపై జిల్లా పంచాయతీ అధికారి అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని గండిగుంట గ్రామంలో అక్రమ లేఅవుట్ యాజమాన్యాలు చివరకు కామన్ సైట్లను సైతం అన్యాక్రాంతం చేయడంపై సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ గత 15 సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతున్నారు. ఈ క్రమంలో లోకాయుక్త న్యాయస్థానాన్ని ఇటీవల ఆశ్రయించారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి అరుణ గురువారం గండిగుంటలోని పలు లేఔట్లను అన్యాక్రాంతమైన కామన్ సైట్లను పరిశీలించారు. గ్రామ పరిధిలో కార్పొరేట్ పీపుల్ సంస్థ ఏర్పాటుచేసిన లేఔట్తోపాటు రోటరీ హాస్పిటల్ పక్కన ఉన్న లేఔట్ లోని ఆక్రమణకు గురైన కామన్ సైట్లను ఆమె పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాప్రయోజనార్ధం లేఔట్‌లో కేటాయించిన పది శాతం ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజుల్లో మొత్తం లేఔట్లలో కామన్ సైట్లను గుర్తించి అన్యాక్రాంతం చేసిన వారిపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను తిరిగి తీసుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గండిగుంట గ్రామ పరిధిలో మొత్తం 18 లేఔట్లు ఏర్పాటు చేయగా తొమ్మిది లేఔట్లకు ఎలాంటి అనుమతులు లేవని కేవలం రహదారులు మాత్రమే ఏర్పాటు చేశారని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో నెలకొన్న కామన్ సైట్ వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించి అన్యాక్రాంతమైన భూమిని పంచాయతీ చట్టపరంగా స్వాధీనం చేసుకుంటామన్నారు. లేఔట్ల పరిశీలనలో ఉయ్యూరు డిప్యూటీ ఎంపీడీవో ఏఎస్ఆర్ కోటేశ్వరావు పంచాయతీ కార్యదర్శి, కుమార్ రావు తోపాటు గ్రామ రెవెన్యూ సర్వేయర్, పలువురు పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లపై విచారణ చేస్తున్న డిపిఓ అరుణ

కొండారెడ్డి కుమార్తె వివాహానికి వైఎస్ జగన్ హాజరు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ నియోజకవర్గానికి చెందిన వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంగునూరు కొండారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు వైసిపి అధినేత వైయస్ జగన్ హాజరయ్యారు. గుంటుపల్లి సి.ఎ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు డాక్టర్ జానకి ప్రియ, ప్రణయ చంద్రారెడ్డిలకు జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, మైలవరం ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

నేటి నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : వికలాంగుల వైకల్యం నిర్ధారణ కోసం నిర్వహిస్తున్న సదరం క్యాంప్‌కు స్లాట్ బుకింగ్ నవంబర్ 14 నుండి ప్రారంభమవుతుందనిఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. అర్హులైన వారు తమకు అనుకూలమైన స్లాట్‌ను బుక్ చేసుకోవడానికి గ్రామ లేదా వార్డు సచివాలయాన్ని సంప్రదించాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల : టిడిపి ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. గురువారం కంచికచర్ల మండలం టిడిపి కార్యాలయంలో మండల, గ్రామ పార్టీ, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, సొసైటీ అధ్యక్షులు, స్కీమ్ ప్రెసిడెంట్లు, మండల పార్టీ నేతలు,నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ సుశీలదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24 గంటలలో ప్రభుత్వం నుండి రైతులుకు నగదు జమవుతుందని తెలిపారు. రైతులు రైతు సేవా కేంద్రంలో ధాన్యం విక్రయించాలన్నారు. నరుకుళ్లపాడు గ్రామంలో జరుగుచున్న రీ సర్వే, రుద్రవరంలో స్వమిత్వా వెరిఫికేషన్ పనిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్వారీలోకి అనుమతివ్వాలని నిరసన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: క్వారీ సమస్యలపై ఇబ్రహీంపట్నం ఆంజనేయ టవర్స్‌లోని రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర వడ్డెర ప్రజా గళం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. 1968 నుంచి మైన్స్ డిపార్ట్మెంట్లో కొన్ని ప్రత్యేకమైన జీవోలు వడ్డెరలకు కలిగి ఉన్నా.. అధికారులు, రాజకీయ నాయకులు వారి హక్కులు కాలరాస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం తెల్ల క్వారీ సొసైటీ సభ్యులను దాదాపుగా రూ.44 లక్షలు కట్టించుకొని సంవత్సరం నుంచి క్వారీకి దారి చూపకుండా స్థానిక పెట్టుబడి దారికి లొంగిన అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, అన్నమయ్య, గుంటూరు, అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో వడ్డెరల సమస్యలను రాష్ట్ర మైన్స్ డైరెక్టర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. సమస్యలపై స్పందించిన రాష్ట్ర డైరెక్టర్ పది రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

పంప్ హౌస్‌లోకి బూడిద చేరకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నిర్లక్ష్యంతోనే పంపు హౌస్‌లో బూడిద కలిసి ప్రజలు తాగే నీరు కలుషితం అవుతోందని సిపిఎం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పంప్ హౌస్ వద్ద బూడిద నీరు కలిసే ప్రదేశాన్ని సిపిఎం నాయకులు ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ నేతృత్వంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్, ఇతర నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విటిపిఎస్ అధికారులకు బూడిద కాలుష్యంపై ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుందో అర్థం కావట్లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంప్ హౌస్‌లోకి బూడిద నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్ రావు, సిపిఎం కొండపల్లి పట్టణ కార్యదర్శి ఎం మహేష్, జిల్లా నాయకులు విటల్ రావు, పట్టణ కమిటీ సభ్యులు ఎస్‌కె బాషా తదితరులు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డుకు నిధులు మంజూరు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం రాఘవపురం గ్రామంలో కేంద్రియ విద్యాలయానికి వెళ్లే అప్రోచ్ రోడ్ నిర్మాణానికి రూ.20 లక్షల నిధుల మంజూరైనట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ నిధులతో రాఘవాపురం గ్రామంలో నూతనంగా మంజూరు కాబడిన కేంద్రియ విద్యాలయానికి సులభంగా చేరుకునే విధంగా డబ్ల్యు.బి.ఎం రహదారి నిర్మాణం చేపడతామని ఆమె పేర్కొన్నారు.

20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-గంపలగూడెం: ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ జ్యోతిర్మై తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పాఠకులను కోరారు.

భూసార పరిరక్షణపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: పాఠశాల స్థాయి భూసార పరిరక్షణ పథకంలో భాగంగా గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయ అధికారులు గురువారం కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి డి. ఎం.ఎఫ్ విజయ కుమారి, ఆత్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. మాధవి లత హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నేల ఆరోగ్యం, స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాధవి లత మాట్లాడుతూ మట్టి నమూనా సేకరణ, సాయిల్ హెల్త్ కార్డ్ యాప్ మీద అవగాహన కల్పించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- నందిగామ : పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వారిని స్మరించుకుంటూ కెవిఆర్ కళాశాలలో పాఠశాలలో వ్యాసరచన, శ్రీ చైతన్య పాఠశాలలో వక్తృత్వం పోటీలు గురువారం నిర్వహించారు. వ్యాస రచనలో కె ఇందిర శ్యనీ, పి ప్రేమ్ కుమార్, ఎన్ మయూరి, జి ప్రణీత, ఎం వర్ష, బి చంద్రిక విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా నందిగామ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ వైవియల్ నాయుడు విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-వత్సవాయి

యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా షేక్ షహీనా బేగం, గౌరవ అధ్యక్షులుగా నాగేశ్వరరావు, కోశాధికారిగా జక్కర్ల రామారావు, సహాధ్యక్షురాలుగా నంగినేని రామకృష్ణతో పాటు పలువురు సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మైలవరం : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మైలవరం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి నాగార్జున గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, రంగవల్లి తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందని, గెలుపొందిన వారికి 20న బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముమ్మరంగా ఆవాస్ ప్లస్ సర్వే

ప్రజాశక్తి-మైలవరం : మండలంలో ఆవాస్ ప్లస్ సర్వే ముమ్మరంగా జరుగుతుందని హౌసింగ్ డిఇ పిచ్చయ్య గురువారం తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి గృహ నిర్మాణం కోసం అర్హులైన వారు సంబంధిత సచివాలయాల్లో సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో టిడిపి గ్రామ క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొండగంట్ల శ్రీనివాసరావు, రైతు నాయకులు భారత రెడ్డి, పెద్దాపురం వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నిమ్మల రాజేందర్, నాయకులు తిరుమల శెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిఫోలో భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, వయోవృద్ధులకు రూ.10 వేలు విలువైన పౌష్టికాహారాన్ని గురువారం పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు నజీమున్ చేతుల మీదుగా అందజేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు, జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని ట్రస్ట్ కార్యాలయంలో నజీమున్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో ట్రస్టు సేవలు మరువలేనివని కొనియాడారు. కర్లపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పిఫో కార్యక్రమంలో తాము కూడా భాగస్వామ్యం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయస్సు సిబ్బంది విజయ్ కుమారి, దేసు రామచందర్ సహకరించగా ట్రస్ట్ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి మైక్ వితరణ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ గ్రంథాలయానికి విశ్రాంతి గ్రంథ పాలకుడు సిహెచ్ ప్రసాద్ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉపయోగార్థం రూ.5 వేలు విలువైన మైక్ సెట్‌ను గ్రంథాల అధికారి అల్లూరు రామచంద్రుడికి గురువారం అందజేశారు. గ్రంథాల అధికారి, పాఠకులు ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని అనుమంచిపల్లి గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో, ఐ క్లీన్ కంపెనీ సౌజన్యంతో రూ.6 లక్షల వ్యయంతో నిర్మితమైన డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ గ్రామంలో కృష్ణ ఫార్మర్ సొసైటీ అధ్యక్షుడు యానాల గోపీచంద్ కృషితో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఇలాంటి ప్లాంట్లు ఎంతో అవసరమని తెలిపారు.

టిడ్కో ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్రంలో 3,16,000 గహాలకు గృహప్రవేశాలు చేయించిన టిడిపి కూటమి ప్రభుత్వం టిడ్కో గహాల గహప్రవేశం ఎందుకు దాటవేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. పట్టణ సమీపంలోని బలుసుపాడు రోడ్‌లో గల టిడ్కో గృహాలను స్థానిక సిపిఐ నాయకులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో 13 వేల టిడ్కో గృహాలు నిర్మాణమై గృహప్రవేశానికి ఎదురుచూస్తున్నాయని తెలిపారు. విజయవాడ నగరంలో 6,596, జగ్గయ్యపేటలో 3160, తిరువూరులో 1560, నందిగామలో 240 ఇళ్లు నిర్మాణమై శిలావస్థకు చేరుకుంటున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటికీ టిడ్కో గృహాల ప్రారంభానికి ముహూర్తం నిర్ణయించలేదన్నారు. తక్షణమే సిఎం చంద్రబాబు నాయుడు స్పందించి టిడ్కో గృహాల గృహప్రవేశానికి పూనుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కృష్ణా జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు, రూరల్ మండలం జగ్గయ్యపేట కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

రోడ్లు బాగుచేయాలని సిపిఎం పాదయాత్ర

ప్రజాశక్తి-కంకిపాడు : మండలలోని ఉప్పలూరు నుంచి ఈడుపుగల్లు వరకు రోడ్లను అభివృద్ధి చేయాలంటూ సిపిఎం ఉప్పలూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో పాదయాత్రను గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రోడ్లను ఈ ఏడాది సంక్రాంతి నాటికి గుంటలు లేని రోడ్లను నిర్మిస్తామని, ఇతర ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకు వచ్చే వారికి ఆనందం కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నీటి మూటల య్యాయన్నారు. మండలంలోని ఉప్ప లూరు వేల్పూరు గ్రామాల మీదుగా అలాగే ఉప్పులూరు ఈడుపుగల్లు గ్రామాల మీదుగా విజయవాడ వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు,ఉపాధి అవకాశాల కోసం వెళ్లే అనేకమంది తరచూ గుంతల రోడ్ల పై పడి గాయాల పాలవుతున్నారన్నారు. అయినా పాలకులకు ఏమాత్రం పట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. కంకిపాడు మండల కార్యదర్శి టీ నరేష్ మాట్లాడుతూ వర్షాలు పడినప్పుడు గుంత ఏదో రోడ్డు ఏదో తెలియక అనేకమంది వాహనదారులు ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. ఈ పాదయాత్ర ఉప్పులూరు నుంచి మొదలై ఈడుపుగల్లు వరకు సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం కంకిపాడు మండల కమిటీ సభ్యులు సిహెచ్. శ్రీహరి, వి.శివశంకర్, వి.మరియదాసు, ఎం.చంటిబాబు, వి. రమేష్, యు. ఆంజనేయులు, జి. గోవర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-పామర్రు : తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమైన పునాది అని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక మార్కెటింగ్ యార్డ్ ఆవరణలో నియోజకవర్గంలోని ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ,క్లస్టర్ హెడ్స్,యూనిట్ హెడ్స్, బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ అబ్జర్వర్ గా కోట వీరబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కష్ణాజిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, పామర్రు ఏఎంసి చైర్మన్ జన్ను శోభన్ బాబు,మాజీ చైర్మన్ మండపాక శంకర్ బాబు, పామర్రు టిడిపి అధ్యక్షుడు పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జనరల్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మహిళల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళ అర్జ కన్యాకుమారికి 5 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం ప్రభుత్వపరంగా మంజూరవ్వగా ఆమె భాస్కరపురంలో జనరల్ స్టోర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ స్టోర్ ప్రారంభోత్సవంలో మునిసిపల్ కమిషనర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం భోగేశ్వర రావు, సిఓ సునీల, 45వ డివిజన్ ఆర్పి మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా మండలాభివృద్ధికి కృషి చేయాలి : ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపీపీ వేమూరి రజనీ కుమారి

ప్రజాశక్తి-ఘంటసాల : పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులందరూ మండలాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ వేమూరి రజనీ కుమారి అన్నారు. ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ 2026-27 అంచనా బడ్జెట్, 2025-56 సవరణ బడ్జెట్ ఆమోదం పొందేందుకు ప్రత్యేక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేమూరి రజనీ కుమారి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు తమకు జీతాలు, నూతన సామజిక పెన్షన్లు ఎప్పుడిస్తారని, గ్రామాల్లో స్మశాన వాటికలకు స్థలాలు మంజూరు చేయాలని, ఉన్న వాటిని అభివద్ధి చేయాలని, రోడ్లు, డ్రైయినేజీలు, ఇతర సమస్యలు పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కేజే శ్రీనివాస చంద్ మాట్లాడుతూ ఆయా సమస్యలను నమోదు చేసి పరిష్కారానికి కషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీపీ వేమూరి రజనీ కుమారి మాట్లాడుతూ మండల పరిషత్లో ఉన్న బడ్జెట్లను పార్టీలకు అతీతంగా మండలాభివద్ధికి ఖర్చు చేసుకోవాలని, మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దిరిశం వెంకటలక్ష్మి, కొలుసు ఝాన్సీ లక్ష్మి, కొల్లూరి విజయ, కొండేటి నీలవేణి, మద్దాల రావులమ్మ, కొడాలి నాగార్జున రావు, తాడికొండ వెంకటేశ్వరరావు, సిద్ధినేని కుమార్ రాజా, పంచాయతీ రాజ్, హౌసింగ్ శాఖల ఏఈలు

'స్వచ్ఛ ఆంధ్ర'లో తప్పనిసరిగా పాల్గొనాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల మూడవ శనివారం నిర్వహించే శుభ్రత కార్యక్రమంలో అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ, భవనాలు, లేవుట్ల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెలలో మూడవ శనివారం నవంబర్ 15వ తేదీన సమాజ, వ్యక్తిగత పరిశుభ్రత అనే ఇతివత్తంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సష్టించడానికి, వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి వ్యక్తిగత పరిశుభ్రత పద్ధతులు స్నానం చేయడం, చేతులు కడుక్కోవడం వంటివి ప్రోత్సహించడం, అదేవిధంగా బహిరంగ మలమూత్ర విసర్జన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ఆ రోజున కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్వో కే చంద్రశేఖరరావు, జెడ్పీ సీఈవో కే కన్నమనాయుడు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-మొవ్వ : గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తారీకు వరకు నిర్వహించనున్నట్లు మొవ్వ గ్రంథాలయ అధికారిణి టి కృష్ణకుమారి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విచిత్ర వేషధారణ పోటీలు, పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, పుస్తక పఠనం, స్వచ్ఛభారత్, చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, వక్రత్వం, కత్రిమ మేధస్సు-ప్రయోజనాలు, నష్టాలు, ప్రాజెక్టు వర్క్, రంగవల్లులు, ఆటలు పోటీలు నిర్వహిస్తామని,ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ, పౌర గ్రంథాలయ శాఖ, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించనున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారి ఆలేటి ప్రభ తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 14వ తేదీ నుండి ఈనెల 20వ తేదీ వరకు నిర్వహించే ఈ వారోత్సవాలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, వక్రత్వ, క్విజ్, చిత్రలేఖనం, పాటలు, ఆటలు పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి గ్రంథాలయ అధికారి తెలిపారు.

నిరాశ్రయులకు చేయూత

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం రామకృష్ణాపురం గ్రామపం చాయతీ పరిధిలోని ఇరాలి గ్రామంలో మచిలీపట్నానికి చెందిన వీరనాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు, చిన్న వయసులోనే భర్తను కోల్పో యిన మహిళలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి చేయూత అందించారు. వీరనాల ఫౌండేషన్ చైర్మన్ బాలాజీ చేతుల మీదగా ఇరాలి గ్రామంలో తల్లిదండ్రులు (తల్లి లేదా తండ్రి ఎవరో ఒకరు) లేని 11 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, భర్తను కోల్పోయిన 3 మహిళలకు కుట్టుమిషన్లు, క్యాన్సర్ బాదిరిన పడిన మహిళకు నిత్యవసర సరుకులు, బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో వీరనాల ఫౌండేషన్ మెంబర్లు శ్రీనాథ్, మానస, గ్రామస్తులు పాల్గొన్నారు.

సరుకులు అందిస్తున్న దృశ్యం

అరటి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కృషి కేంద్రం ఘంటశాల వారి ఆధ్వర్యంలో గురువారం బద్రిరాజుపాలెం గ్రామంలో అరటి పంట లో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృషి కేంద్రం కార్యక్రమ సమన్వయ కర్త డా. డి. సుధారాణి అరటి పంట విస్తీర్ణం, సాగు వివరాలు రైతులకు తెలిపి పంటల సాగు పై అవగాహన కల్పించారు. కేవికే లు రైతులకు శాస్త్రీయ పరమైన సాగుకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతులకు ఈ గ్రామంలో పండే పంటల గురించి శాస్త్రీయపరంగా సలహాలను ఇచ్చారు. అనతరం కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన శాస్త్రవేత్త డా. వి. మంజువాణి అరటి సాగులో గల మెళకువలు, చీడపీడల నివారణ, రసాయనాలను తగ్గించి జీవ సీలింద్ర నాసినుల ద్వార అరటి లో దుంప కుళ్ళు ఎలా తగ్గించుకోవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, ఉద్యాన అధికారి, వుయ్యూరు మానస మరియు రైతులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో చిల్డ్రన్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం హైస్కూల్లో జూనియర్, సీనియర్ విభాగాలకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను గోల్డ్, సిల్వర్, మెడల్స్ తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మోళి థామస్, ప్రిన్సిపాల్ లూర్దు మేరీ, వైస్ ప్రిన్సిపాల్ మేలీ థామస్, స్కూల్ ఉపాధ్యాయ బందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో సౌకర్యాలు లేక ఇబ్బందులు

ప్రజాశక్తి - గుడివాడ : గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సుమారు ఐదు సంవత్సరాల క్రితం ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడం కోసం వార్డు గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసింది. వాటిలో హడావుడిగా కొన్ని సచివాలయాలను కమ్యూనిటీ హాల్స్‌లో ఏర్పాటు చేయగా కొన్ని సచివాలయాలను ప్రైవేటు భవనాలలో ఏర్పాటు చేశారు. అయితే ఏ సచివాలయంలోనూ కనీస సౌకర్యాలు లేవు. ప్రతినిత్యం వేలాదిమంది ప్రజలు సచివాలయాలకు పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. సచివాలయాలలో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు లేక ప్రజలతోపాటు సచివాలయాల సిబ్బంది కూడా తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. సచివాలయ సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు భోజనాలు చేయడానికి ప్రత్యేకంగా గదులు లేకపోవడంతో వారు పని చేసే టేబుల్ మీదనే భోజనాలు చేస్తున్నారు. తాగునీరు కూడా ఇంటి దగ్గర నుంచే తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. మహిళా ఉద్యోగులు అయితే మరిన్ని కష్టాలు పడుతున్నారు. దీనివల్ల సచివాలయ సిబ్బంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సచివాలయాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎన్‌టిఆర్ కాలనీలో ఒక కమ్యూనిటీ హాల్‌ని మూడు సచివాలయాలుగా విభజించిన దృశ్యం

పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉన్న దృశ్యం

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలంలోని బండ్లమూడి గ్రామనికి చెందిన దళితులపై దాడి చేసిన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేయాలని ఎపిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గుడ్‌మెన్ పేటలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొదమల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-వీరులపాడు : 'శిథిలావస్థలో పశు వైద్య శాలలు' శీర్షిక ప్రజాశక్తి దినపత్రికలో ఈ నెల 12న ప్రచురితమైన వార్తకు పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.మోజెస్ వెస్లీ స్పందించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ప్రస్తుతం ఉన్న పశు వైద్యశాల భవనం 1985లో రాజా సాహెబ్ కుమారుడు బడే సాహెబ్ నిర్మించారని తెలిపారు. గతంలో ఈ భవనానికి సంబంధించిన వివరాలను అధికారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవనం పునర్నిర్మాణం కోసం గ్రామ పంచాయతీని సంప్రదించామని పేర్కొన్నారు. నూతన భవనం నిర్మాణం కోసం కావలసిన నిధులను సంచాలకుల ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని, ప్రభుత్వం నిధులు మంజూరు కాగానే నూతన భవనం నిర్మాణం చేపడతామని తెలిపారు.

చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువుతో పాటు విభిన్న రకాల నైపుణ్యం కూడా ఎంతో అవసరమని సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థుల మనో వికాసానికి సాంస్కృతిక, కళా ప్రతిభ కూడా దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అజిత్‌సింగ్ నగర్ శ్రీరామ పాఠశాల బాలల దినోత్సవ వేడుకలు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో గురువారం కనుల పండుగగా జరిగాయి. ఈ వేడుకల్లో బోండా ఉమా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక, కళా ప్రదర్శనలు ఉపకరిస్తాయన్నారు. స్కూల్ కరస్పాండెంట్ బోణి సురేష్ కుమార్, డైరెక్టర్ బోణి మాధురి మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగియున్న ప్రతిభను, సృజనాత్మకను వెలికితీసి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

జాతీయస్థాయి ఈత పోటీలకు కెబిఎన్ విద్యార్థి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 ఈత పోటీల్లో తమ కాలేజీ విద్యార్థి పాలపాటి కిరణ్ స్వర్ణపతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయ్ బాబు చెప్పారు. గురువారం కాలేజీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 400 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో స్వర్ణపతకం, 100 మీటర్ల ఫ్రీ స్టైల్‌లో కాంస్య పతకాలను కిరణ్ గెలుపొందినట్లు చెప్పారు. త్వరలో ఢిల్లీలో జరుగబోయే 400 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలకు మన రాష్ట్రం తరపున కిరణ్ ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు, పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు విజేతను అభినందించి, సత్కరించారు.

17 నుంచి అన్నదానం

ప్రజాశక్తి -విజయవాడ సిటీ : గొల్లపూడిలోని శ్రీ అయ్యప్ప దేవస్థానంలో 17వ తేదీ నుంచి అయ్యప్ప దీక్షాధారులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గెల్లి మోహనరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి 60 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సగటున రోజుకు 2500 మందికి అన్నదానం జరుగుతుందన్నారు. అన్నదానంతోపాటు ఆలయంలో నిత్యహోమాలు, కేరళ నంబూద్రిలచే విశేష పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విద్యుత్ సవరణ బిల్లుపై మౌనం సరికాదు

- **విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ ఎంవి.ఆంజనేయులు**

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ప్రజాశక్తి-విజయవాడ : విద్యుత్ సవరణ బిల్లు -2025పై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహించటం అంటే రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవసను ప్రైవేటీకరించటానికి అంగీకరించటమే అవుతుందని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక కన్వీనర్ యంవి ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సవరణ బిల్లుపై స్పందించడానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గడువు దాటిపోయినా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ నెల 10వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా ఈ బిల్లుపై చర్చించిన దాఖలాలు లేవన్నారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని కేంద్రానికి తెలియజేసి ఉన్నట్లయితే, ఆ అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు బిగించటం వేగవంతం చేయాలని, అందరికీ స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ విద్యుత్ అధికారులను ఆదేశించారన్నారు. దానికి అనుగుణంగా నివాసగృహాలకు కూడా ఏదో ఒక సాకుతో స్మార్ట్ మీటర్లు బిగించటానికి సిబ్బంది ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మరోవైపు విద్యుత్ పంపిణీ వ్యవస్థ మొత్తాన్ని ప్రైవేటీకరించటానికి ఉద్దేశించిన విద్యుత్ సవరణ బిల్లు-2025పై రాష్ట్ర ప్రభుత్వ స్పందన కనిపించటంలేదన్నారు. ఈ మొత్తాన్ని చూస్తుంటే విద్యుత్ పంపిణీ వ్యవను ప్రైవేటీకరించటానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలతను ప్రదర్శిస్తున్నట్లుగా భావించవలసి వస్తుందన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరిస్తే రాష్ట్రంలోని సాధారణ ప్రజానీకానికి విద్యుత్ చార్జీలు భారీగా పెరుగుతాయని అన్నారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ చార్జీలతో రాష్ట్ర ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ బిల్లు చట్టం అయితే విద్యుత్ పంపిణీ వ్యవస్థ ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి పోతుందని అన్నారు. అప్పుడు కార్పొరేట్ కంపెనీల లాభాలకోసం ప్రజలు విద్యుత్ చార్జీలను అధికంగా చెల్లించవలసి వస్తుందన్నారు. అంతేగాక క్రాస్ సబ్సిడీలు రద్దవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు,బోరు బావుల క్రింద సాగవుతున్న లక్షలాది ఎకరాల వ్యవసాయం దెబ్బతింటుందన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరుగుతాయని అన్నారు. వ్యవసాయంతోబాటుగా చిన్న పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. చేతి వృత్తుల వారు దెబ్బతింటారన్నారు.. నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడి విద్యుత్ ప్రైవేటీకరణకు ఉద్దేశించిన ఈ బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని స్పష్టంగా బహిర్గతం చేయాలని విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు వి. సాంబిరెడ్డి, ఎ పున్నారావు, విఎస్ రామరాజు, కె ప్రభాకరరావు పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ

- **కలెక్టర్ జి.లక్ష్మీశ**

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ క్షేత్రస్థాయి అధికారులు విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరని.. అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ నుంచి ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పండగల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయాల వద్ద పటిష్ట భద్రత, రక్షణ ఏర్పాట్లు, సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోలు బంకులు, థియేటర్లు వంటివాటిని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. ఏవైనా లోటుపాట్లు ఉంటే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొని, సరిదిద్దుకునేలా చూడాలన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే పెద్ద విపత్తుల బారినుంచి రక్షిస్తాయనే విషయాన్ని గుర్తుంచుకొని పకడ్బందీగా తనిఖీలను నిర్వహించి, నివేదికలు పంపాలని ఆదేశించారు. అదే విధంగా తాగునీటి సరఫరా వ్యవస్థలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. స్టోరేజ్ ట్యాంకుల విషయంలోనూ నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. శిథిలావస్థ భవనాల విషయంలోనూ నిబంధనలకు అనగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకష్ణ, కె.మాధురి, పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సిద్ధార్థ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయస్థాయి కరాటే పోటీల్లో తిరువూరు సిద్ధార్థ క్రియేటివ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని ఆచంటి దుహితసాయి అత్యంత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ ఉప్పలపాటి చక్రపాణి తెలిపారు. జాతీయ స్థాయి ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా దేవరకొండలో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో మూడవ తరగతి చదువుతున్న దుహితసాయి కట్టా విభాగంలో ప్రథమ స్థానం సాధించిందన్నారు. ఈ సందర్భంగా బాలికను పాఠశాల ఆవరణలో గురువారం ప్రిన్సిపల్‌తో పాటు కోచ్ రేవంత్ కుమార్, శ్రీకాంత్ ఉపాధ్యాయులు అభినందించారు.

తన్విక షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ మొగల్రాజపురం జమ్మి చెట్టు సెంటర్లో నూతనంగా తన్విక షోరూమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రముఖ సినీనటి బిగ్ బాస్ ఫేమ్ ఆరియానా ముఖ్యఅతిథిగా విచ్చేసి షోరూంను లాంఛనంగా ప్రారంభించారు. యువతుల అభిరుచులకు అనుగుణంగా అన్ని రకాల హై ఫ్యాన్సీ డ్రస్సెస్ ఒకే చోట ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆరియానా నిర్వాహకులను అభినందించారు. అనంతరం షోరూంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల డ్రెస్సులను పరిశీలించి వాటిని ధరించి ఫోటోలకు ఫోజులిచ్చారు. ఈ సందర్భంగా ఆరియానా మాట్లాడుతూ నేటితరం యువతులు అందానికి ఎంత ప్రాముఖ్యత ఇస్తారో అలాగే దుస్తుల విషయంలో కూడా అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. మగువల అందం మొత్తం వేసుకునే దుస్తుల్లోనే ఉంటుందని మగువలకు ఇష్టమైన డ్రెస్సులు కొనేందుకు ఎంత ధరైనా వెచ్చిస్తారని చెప్పారు. తన్విక షోరూం యజమానులు వెంకట్, ప్రత్యూష మాట్లాడుతూ అకేషన్ ఏదైనా లొకేషన్ ఒక్కటే తన్విక డ్రెస్సెస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఎత్నిక్ వేర్, డిజైనర్ టాప్స్, క్రాప్ టాప్స్, పంజాబీ డ్రెస్సెస్, టాప్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ట్రెండీ డిజైన్స్, ఎలిగేంట్ కలెక్షన్స్ అందుబాటు ధరలో లభిస్తాయని తెలిపారు.

సాంకేతికతతో ప్రజలకు సత్వర సేవలు

- **విఎంసి ఇన్ఛార్జి కమిషనర్**

ప్రజాశక్తి-విజయవాడ : మునిసిపల్ పరిపాలనా పరమైన అంశాలలో ఆధునిక సాంకేతికత సాయంతో ప్రజలకు పౌర సేవలను త్వరితగతిన చేరేందుకు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో గురువారం ఉదయం ఉత్తరాఖండ్ ముస్సోరి లోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అడ్మినిస్ట్రేషన్ లో శిక్షణ పొందుతున్న 20 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ ఆఫీసర్లకు ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్ విజయవాడ నగర పాలక సంస్థ పాలనా వ్యహారాలపై వివరించారు. విజయవాడ నగర పాలక సంస్థ భౌగోళిక విషయాలు, పాలనా విభాగాలున్నాయి, వాటి పనితీరు వివరించారను ఇన్‌చార్జి కమిషనర్ తెలిపారు. ప్రతి విభాగం శాఖాధిపతి తమ తమ విభాగంలో వారు చేస్తున్న పనులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులును వివరించారు. ఆధునిక సాంకేతికతతో విజయవాడ నగరపాలక సంస్థ చేస్తున్న పనితీరు, ఉపయోగించే డ్రోన్ల విధానం వారికి వివరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్స్ హెచ్. బి కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను విచ్చేసి, అక్కడ డాక్టర్లు నిర్వహిస్తున్న విధులు ప్రజలకు అందిస్తున్న చికిత్సల గురించి తెలుసుకున్నారు. గవర్నర్‌పేటలోని సివిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను సందర్శించి, అక్కడున్న ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి అక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే విద్యాబోధన గురించి తెలుసుకున్నారు.